W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-12-2025





08

## ఢిల్లీ వేదికగా తెలంగాణ రహదారుల ప్రస్తావన

తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా గురువారం ఢిల్లీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టుల అంశం పార్లమెంట్ ప్రాంగణంలో చర్చకు వచ్చింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని మర్యాద పూర్వకంగా కలిశారు.



03

## రేణుకా చౌదరి డాగ్ రచ్చ..!

పార్లమెంటరీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక అపూర్వమైన, అత్యంత వివాదాస్పదమైన ఘటనకు కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి తెరలేపారు. ఈ ఘటన ఇప్పుడు భారత రాజకీయాలను తీవ్ర కలకలంలోకి నెట్టింది. పదవిలో ఉండి కూడా పార్టీకి గణనీయమైన సేవ చేయలేకపోతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, ఆమె తన ఉనికిని చాటుకోవడానికి, వార్తల్లో నిలవడానికి ఎంచుకున్న మార్గం అత్యున్నత ప్రజా వేదికైన పార్లమెంట్ గౌరవ మర్యాదలను, ప్రజాప్రతినిధుల విలువను ప్రశ్నించే విధంగా ఉంది.



04

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కరకగూడెం మండలంలోని పలు పంచాయతీ లలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు.



# అన్నదాత కన్నీటి సాగు

02

- లంచమా? లూటీనా? అన్నదాతపై 'త్రిశూల దాడి
- వ్యాపారుల కనుసన్నల్లో 125 కోట్ల దోపిడీ
- మిషన్ల మాయాజాలం తేమ పేరుతో దగా
- ఒక్క స్లాట్‌తో మూడు రోజులు..3 వేలు అదనపు భారం
- కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కిన వ్యాపారులు

ఖమ్మం, మహా

దేశానికి అన్నం పెట్టే రైతన్న మద్దతు ధర అనే ఊబిలో చిక్కుకుపోయి విలవిలలాడుతున్నాడు. పత్తి రైతులకు దక్కాల్సిన 125 కోట్ల సొమ్మును, అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, ప్రైవేటు వ్యాపారుల అపవిత్ర కూటమి కళ్ల ముందు దోచుకుంటున్న వైనం ఇది. ప్రభుత్వం ప్రకటించిన 8,110 మద్దతు ధర కేవలం కాగితాలకే పరిమితమై, క్షేత్ర స్థాయిలో క్వింటాల్‌కు ?625 నష్టాన్ని మిగులుస్తోంది. తేమ శాతం అనే సాకు, మూడు రోజుల వాహన భారం, జిన్నింగ్ మిల్లుల వద్ద అధికారుల 'చేతివాటం' కలగలిపి అన్నదాతపై 'త్రిశూల దాడి'కి పాల్పడుతున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, రైతు కన్నీటిని లాభాలుగా మార్చుకుంటున్న ఈ దోపిడీపై రాజకీయ నాయకులు, పాలకవర్గం ఇకనైనా కళ్లు తెరవకుంటే, ఇది రాష్ట్రంలో పెను సంచలనానికి, రాజకీయ సంక్షోభానికి దారితీయడం ఖాయం. పత్తి పంట పై పడిన కోత ఇప్పుడు ప్రభుత్వ పనితీరునే ప్రశ్నిస్తోంది.

### అధికారులు, హమాలీలు, వ్యాపారుల త్రిశూల దాడి

సీసీఐ కేంద్రాల వద్ద అవినీతి ఏ స్థాయిలో ఉందో రైతులే స్వయంగా ఆరోపిస్తున్నారు. నాణ్యత సరిగా లేదని చెప్పి వాహనాలను వెనక్కి పంపుతున్న అధికారుల తీరుపై కలెక్టర్ జోక్యం చేసుకున్నా, క్షేత్ర స్థాయిలో వారి ఆదేశాలు తుంగలో తొక్కబడ్డాయి. తేమ శాతం కోత తర్వాత, అన్‌లోడింగ్ వద్ద హమాలీలు మళ్లీ నాణ్యత సరిగా లేదని చెప్పి, 'చేతివాటం' (లంచం) ఇస్తేనే సరుకు దింపుతారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే అధికారుల అండదండలతోనే ఈ దళారీ వ్యవస్థ నడుస్తుందనేది బహిరంగ రహస్యం. ఈ త్రిశూల దాడిలో మద్దతు ధర లక్ష్యం పక్కదారి పట్టి, రైతే అంతిమంగా దోపిడీకి గురవుతున్నాడు.



మహా పత్రిక
ANN తెలుగు

## రైతులను మోసం చేస్తున్న ముఠా అరెస్టు

విశ్వసనీయ సమాచారం మేరకు కాటాలను తయారు చేస్తున్న ఆర్గనైజర్ అయిన హైదరబాద్ కు చెందిన ఓగిలి శెట్టి శంకర్, జంపాల కోటేశ్వరరావు లను అరెస్టు చేసినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో అనేకమందికి నకిలీ కటాలను సరఫరా చేస్తునట్లు గుర్తించిన తల్లాడ పోలీసులు నిందుతుల నుంచి 5 మదర్ బోర్డులు 4 చీప్ లు, రెండు కాంటాలు ఇతర పరికరాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ కాటాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

## సర్పంచ్ పదవులకు 65 మంది అభ్యర్థులు పోటీ

**ఖమ్మం, మహా:** మధిర మండలంలోని 25 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకి 65 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు ఉపసంహరణ బుధవారం రాత్రి పూర్తయింది. వివిధ గ్రామపంచాయతీలో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారం 2, రొంపిమళ్ళ 2, జాలిముడి 2, .రామచంద్రపురం 2 సిరిపురం 3 వెంకటాపురం 2 మునగాల 2 వంగవీడు 2 ఆత్కూర్ 4 నక్కల గరుబు 2 ఖాజీపురం 2 మాటూరు 3 మాటూరు పేట 2 నిదానపురం 2 నాగవరప్పాడు 5 ఖమ్మంపాడు 2 చిలుకూరు 2 తొండల గోపవరం 2 దెందుకూరు 5 రాయపట్నం 4 అల్లినగరం 2 బయ్యారం, 4 మహాదేవపురం 2,ఇల్లూరు 3 దేశినేనిపాలెం 2 చొప్పున గ్రామపంచాయతీ సర్పంచులకు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## రామాలయంలో అయ్యప్ప ఇరుముడి మహోత్సవం




పినపాక,మహా: మండల కేంద్రం పినపాక గ్రామంలో రామాలయం లో అయ్యప్ప ఇరుముడి మహోత్సవం గురువారం వైభవంగా సాగింది. మండల కాలం పాటు నియమాల మాలతో కఠిన దీక్షలు చేసిన అయ్యప్ప దీక్షాధారులు శబరిమలకు బయలుదేరారు. హరిహరసుతుడికి ఇష్టమైన ఇరుముడిని గురుస్వామితో కట్టించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రాకతో రామాలయం కిటకిటలాడింది.

## కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం



**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు




**ఖమ్మం,మహా:** జిల్లాలోని అటవీ భూముల ఆక్రమణకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాల్వల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల సేకరణ నిమిత్తం అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూ కేటాయింపు కోసం గిరిజన కార్పోరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 100 ఎకరాలు బదిలీ చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూమిని గుర్తించి 15 రోజులు గడిచినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కార్పొరేషన్ సొసైటీ భూములకు సంబంధించి ప్రత్యేకంగా సర్వేయర్ లను కేటాయించి భూముల సర్వే వెంటనే చేపట్టాలని, సోమవారం నాటికి 100 ఎకరాల భూమి సిప కోసం బదలాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# అన్నదాత కన్నీటి సాగు

- లంచమా? లూటీనా? అన్నదాతపై 'త్రిశూల దాడి
- వ్యాపారుల కనుసన్నల్లో 125 కోట్ల దోపిడీ
- మిషన్ల మాయాజాలం తేమ పేరుతో దగ
- ఒక్క స్లాట్‌తో మూడు రోజులు..3 వేలు అదనపు భారం
- కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కిన వ్యాపారులు



**ఖమ్మం బ్యూరో, మహా:** దేశానికి అన్నం పెట్టే రైతన్న మద్దతు ధర అనే ఊబిలో చిక్కుకుపోయి విలవిలలాడుతున్నాడు. పత్తి రైతులకు దక్కాల్సిన ?125 కోట్ల సొమ్మును, అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, ప్రైవేటు వ్యాపారుల అపవిత్ర కూటమి కళ్ల ముందు దోచుకుంటున్న వైనం ఇది. ప్రభుత్వం ప్రకటించిన ?8,110 మద్దతు ధర కేవలం కాగితాలకే పరిమితమై, క్షేత్ర స్థాయిలో క్వింటాల్‌కు ?625 నష్టాన్ని మిగులుస్తోంది. తేమ శాతం అనే సాకు, మూడు రోజుల వాహన భారం, జిన్నింగ్ మిల్లుల వద్ద అధికారుల 'చేతివాటం' కలగలిపి అన్నదాతపై 'త్రిశూల దాడి'కి పాల్పడుతున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, రైతు కన్నీటిని లాభాలుగా మార్చుకుంటున్న ఈ దోపిడీపై రాజకీయ నాయకులు, పాలకవర్గం ఇకనైనా కళ్లు తెరవకుంటే, ఇది రాష్ట్రంలో పెను సంచలనానికి, రాజకీయ సంక్షోభానికి దారితీయడం ఖాయం. పత్తి పంట పై పడిన కోత ఇప్పుడు ప్రభుత్వ పనితీరునే ప్రశ్నిస్తోంది.

### ప్రతి క్వింటాల్‌పై పడిన కపట కాలుష్య పన్ను

పత్తి రైతు ఎదుర్కొంటున్న అతిపెద్ద నష్టం మద్దతు ధరపై విధిస్తున్న 'తేమ కోత'. జిల్లాలో 2 లక్షల ఎకరాల్లో పండిన సుమారు 20 లక్షల క్వింటాళ్ల పత్తిపై ఈ కోత పడుతోంది. తేమ లేని పత్తిని కూడా సీసీఐ కేంద్రాల్లోని మిషన్లు 9.5 శాతం నుంచి 11.5 శాతం వరకు తడి చూపిస్తున్నాయి. దీనివల్ల క్వింటాల్‌కు కనీసం ?325 కోత పడుతోంది. ఈ ఒక్క కారణంతోనే జిల్లా రైతులకు ?65 కోట్లు నష్టం వాటిల్లింది. మద్దతు ధరను రైతుకు పూర్తిగా ఇవ్వకుండా, నిబంధనల పేరుతో ధరలో కోతలు విధించడం ఒక రకమైన 'కపట కాలుష్య పన్ను' వసూలు చేయడమే తప్ప మరొకటి కాదు. ఈ అన్యాయాన్ని అధికారులు ఏ విధంగా సమర్థించుకుంటారు?

### నరక ద్వారం లాంటి కొనుగోలు కేంద్రాలు..

సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతు పడుతున్న కష్టం వర్ణనాతీతం. యాప్‌లో స్లాట్ బుకింగ్ కోసం సర్వర్ సమస్యలతో నిత్యం పోరాటం. ఒకసారి స్లాట్ బుక్ అయితే, పత్తిని వాహనంలో తీసుకుని మూడు రోజులపాటు కేంద్రాల వద్ద నిరీక్షించక తప్పడం లేదు. అన్‌లోడింగ్ అయిన వెంటనే వేలిముద్ర వేయకపోవడం, బిల్లు కోసం మరుసటి రోజు రావాలని ఆదేశించడం అధికారుల దుర్మార్గమైన తీరుకు అద్దం పడుతోంది. ఈ నిరీక్షణ వల్ల రైతుపై ప్రతి ట్రిప్‌నకు అదనంగా ?3,000 వాహన బాడుగ భారం పడుతోంది. 2 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన రైతులపై ఈ బాడుగ భారం ద్వారా ?60 కోట్లు నష్టం పడింది. రైతు కష్టాన్ని సొమ్ము చేసుకోవడానికి, అధికారులు, దళారులు సృష్టించిన ఈ వ్యవస్థ ఒక సాంకేతిక బందీఖానా లాంటిది.

### అధికారులు, హమాలీలు, వ్యాపారుల త్రిశూల దాడి

సీసీఐ కేంద్రాల వద్ద అవినీతి ఏ స్థాయిలో ఉందో రైతులే స్వయంగా ఆరోపిస్తున్నారు. నాణ్యత సరిగా లేదని చెప్పి వాహనాలను వెనక్కి పంపుతున్న అధికారుల తీరుపై కలెక్టర్ జోక్యం చేసుకున్నా, క్షేత్ర స్థాయిలో వారి ఆదేశాలు తుంగలో తొక్కబడ్డాయి. తేమ శాతం కోత తర్వాత, అన్‌లోడింగ్ వద్ద హమాలీలు మళ్లీ నాణ్యత సరిగా లేదని చెప్పి, 'చేతివాటం' (లంచం) ఇస్తేనే సరుకు దింపుతారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే అధికారుల అండదండలతోనే ఈ దళారీ వ్యవస్థ నడుస్తుందనేది బహిరంగ రహస్యం. ఈ త్రిశూల దాడిలో మద్దతు ధర లక్ష్యం పక్కదారి పట్టి, రైతే అంతిమంగా దోపిడీకి గురవుతున్నాడు.

### వ్యాపారుల దోపిడీకి పరోక్ష మద్దతు

రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేయడం లేదా సమన్వయం చేయడంలో విఫలమవడం, ప్రైవేటు వ్యాపారులకు వరంగా మారింది. ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా దిగుబడి (ఎకరానికి 7-10 క్వింటాళ్లు) తగ్గిన రైతులు, ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి వేచి ఉండలేకపోయారు. సీసీఐ వద్ద ఉన్న ఇబ్బందులు, ఆలస్యాన్ని చూసి భయపడి, క్వింటాల్‌కు ?610 వరకు నష్టపోతూ ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే (?7,000 వరకు) పత్తిని అమ్ముకున్నారు. ఈ ప్రభుత్వ జాప్యం కారణంగా ప్రైవేట్ వ్యాపారులు, జిన్నింగ్ మిల్లులు రైతు రక్తమాంసాలను మరింతగా పీల్చుకున్నాయి.

FOLLOW: @ANNTELUGU
5-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రేణుకా చౌదరి 'డాగ్' రచ్చ..!

- ఎంపీలంతా కుక్కలేనా? కాంగ్రెస్ పెద్దలు మౌనం!
- ప్రత్యేక హక్కుల తీర్మానానికి రంగం సిద్ధం?
- రేణుకపై కఠిన చర్యలకు డిమాండ్

**ఖమ్మం, మహా:** పార్లమెంటరీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక అపూర్వమైన, అత్యంత వివాదాస్పదమైన ఘటనకు కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి తెరలేపారు. ఈ ఘటన ఇప్పుడు భారత రాజకీయాలను తీవ్ర కలకలంలోకి నెట్టింది. పదవిలో ఉండి కూడా పార్టీకి గణనీయమైన సేవ చేయలేకపోతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, ఆమె తన ఉనికిని చాటుకోవడానికి, వార్తల్లో నిలవడానికి ఎంచుకున్న మార్గం అత్యున్నత ప్రజా వేదికైన పార్లమెంట్ గౌరవ మర్యాదలను, ప్రజాప్రతినిధుల విలువను ప్రశ్నించే విధంగా ఉంది. పార్లమెంట్ సమావేశాల తొలి రోజే రేణుకా చౌదరి ఒక పెంపుడు కుక్కను వెంటబెట్టుకుని సభ ఆవరణలోకి రావడం కేవలం ఒక సాధారణ సంఘటన కాదు, ఇది ఆలోచనాత్మకమైన రాజకీయ 'స్టంట్'గా విశ్లేషకుల అభిప్రాయం. అయితే, ఈ చర్యకు కొనసాగింపుగా ఆమె చేసిన వ్యాఖ్యలు మరీ అంతటి తీవ్రతను సంతరించుకున్నాయి. పార్లమెంట్ సభ్యులందరినీ పరోక్షంగా 'కుక్కలతో' పోల్చి ఆమె చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేశాయి. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను ఈ విధంగా కించపరచడం అంటే, అంతిమంగా ప్రజల తీర్పును, ప్రజాస్వామ్య ప్రక్రియను అవమానించడమే అవుతుందని



రాజకీయ విమర్శకులు ఏకగ్రీవంగా పేర్కొంటున్నారు. రేణుకా చౌదరి వ్యాఖ్యల తీవ్రత ఎంతగా ఉందంటే, ఆమె సొంత పార్టీ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సైతం ఆమెకు మద్దతు ఇవ్వలేని ధర్మసంకటంలో పడింది. ఆమె 'కుక్కలు' అన్న జాబితాలో వారూ ఉండి ఉంటారనే అపవాదు నుంచి తప్పించుకోవడానికి వీలు లేకపోవడంతో, కాంగ్రెస్ పెద్దలు మౌనం వహించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ వివాదం వీధి కుక్కల సమస్యపై కేంద్రీకృతమై ఉన్నప్పటికీ, రేణుక చర్య వీధి కుక్కల రక్షణ కోసం కాక, కేవలం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడానికి మరియు తన రాజకీయ ఉనికిని పెంచుకోవడానికి చేసిన ప్రయత్నంగానే కనిపిస్తోందని విశ్లేషణ. నిజానికి, వీధి కుక్కల సమస్యపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొన్ని చర్యలు జరుగుతున్నప్పటికీ, ఆమె మాత్రం కేంద్రంపై నిందలు వేస్తూ, లక్షలాది మందిని కరుస్తున్న వీధి కుక్కల బెడదను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోక్యం మరింత వివాదానికి ఆజ్యం పోసింది. రేణుకా చౌదరికి మద్దతుగా ఆయన చేసిన వ్యాఖ్యలు – "ఆ కుక్క కరవదు, కరిచేవాళ్లు లోపలున్నారు" – కేవలం ప్రత్యర్థులను ఉద్దేశించినవిగా కాక, పరోక్షంగా కాంగ్రెస్ ఎంపీలను కూడా కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. పెంపుడు కుక్కల ప్రస్తావనను లోపలికి అనుమతించడం, బయట అనుమతించకపోవడం వంటి 'కుళ్లు జోకు'లను ఆయన ప్రస్తావించడం ద్వారా, కాంగ్రెస్ ఎంపీలందరూ 'పెంపుడు కుక్కల్లా' వ్యవహరిస్తున్నారనే సందేశాన్ని ఆయన ఇచ్చారని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘర్షణలు జరగొద్దు

**ఖమ్మం, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ

**ఖమ్మం, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ గురువారం కొణిజర్ల, లింగగుడెం గ్రామాలను సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు. ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులందరూ సామరస్యంగా ఉండాలి సూచించారు.



## బెదిరించారా పలోభాలకు గురి చేశారా

**నేలకొండపల్లి, మహా:** పంచాయతీ ఎన్నికల లో ఏకగ్రీవమైన పంచాయతీ సర్పంచ్లు, వార్డు సభ్యుల పై ఎన్నికల సంఘం ఆరా తీసింది. ఎన్నికల సంఘం ఆదేశాల



మేరకు నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం క్షేత్ర స్థాయి లో విచారణ చేశారు. వివరాలు సేకరించారు. మండలం లోని ఆచార్లగూడెం లో సర్పంచ్, 8 వార్డులు ఏకగ్రీవం కావటం పై స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఓటర్లతో ప్రత్యేక . సమావేశం ను నిర్వహించారు. ఏకగ్రీవం కావటానికి ఎవరైనా ఓటర్ల ను బెదిరించారా.. లేక ప్రలోభాలకు గురి చేశారా... భయభ్రాంతులకు పాల్పడ్డారు....తదితర విషయాల ను ఓటర్ల ను అడిగి వివరాలు సేకరించారు. అదే విధంగా బోదులబండ, కోరట్లగూడెం, కొంగర, ఆజయ్ తండా, కట్టుకాచారం, అనాసాగారం, సదాశివాపురం గ్రామాలలో మొత్తం 27 పంచాయతీ వార్డు సభ్యులు ఏకగ్రీవం కావటంతో ఆయా గ్రామాలలో విచారణ చేపట్టారు. ఓటర్ల వివరాలు, అభిప్రాయాలను పంచనామా చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్. ఆయా పంచాయతీ కార్యదర్శులు. జీపీవో లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈనెల 21వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఏమైనా కేసులు



ఉన్నట్లైతే వాటిని(కాంప్రమైజ్) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## డిసిసి అధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని అందుకున్న తోట దేవి ప్రసన్న

**భద్రాద్రి బ్యూరో, మహా:** గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న నియామక పత్రాన్ని



అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని తోట దేవి ప్రసన్న వివరించారు.

## అభ్యర్థులు మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోండి

**నేలకొండపల్లి, మహా :** అమ్మగూడెం పంచాయతీ లో పోటీ చేసే అభ్యర్థులు వారి మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోవాలని స్థానికుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్, బీపీసీటీ చైర్మన్ వాసంశెట్టి పూర్ణచంద్రావు సూచించారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... గత 40 ఏళ్ల గా గ్రామం అనుకున్నంత అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కనుక ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు గ్రామానికి



అభివృద్ధి చేసేందుకు వచ్చే 5 ఏళ్లలో చేసే పనులను మేనిఫెస్టో ద్వారా ఓటర్ల కు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఆలయం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలి, అయ్యప్ప స్వామి సన్నిదానం నిర్మాణం పూర్తి కావటానికి అవసరమైన సహకారం అందించాలన్నారు. వీరన్న స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని కోరారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్



**బూర్గంపహాడ్ మహా:** హైదరాబాదుకు చెందిన షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలోగల సీయో ను ప్రేయర్ హౌస్ మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వ హించారు. షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవ స్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా బూర్గంపాడు, భద్రాచలం, అశ్వా పురం, కరకగూడెం,పినపాక, ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు, అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం, కూనవ రం, రంప చోడవరం, మారేడుమిల్లి మండలా లు ఒరిస్సా, తమిళనాడు రా ష్ట్రాల కు చెంది న 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ. మూడు లక్షల 82 వేల విలువ గ లిగిన నూతన వస్త్రాలు,ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థన కూడి కల్లో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థా పకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు.యేసు పంచిన ప్రేమ ప్రపం చానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ బృందం రజని మోజస్ అమ్మ, పాస్టర్ సైమన్, బ్రదర్ మోతు కూరి చరణ్... బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక. బ్రదర్ ఇమ్మానుయేల్ ఆయా మండలాల కో– ఆర్డినేటర్లు డి. పెద్దారావు, యాకోబు, టి.ఎ మ్. కుమార్, పాల్, జయ ప్రకాష్,జోనతాన్, స్టెఫెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల నేటి యువ కళాకారులకు మార్గదర్శకుడు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భగవద్గీత లాంటి కళాఖండి కలను అద్భుతంగా గానం చేసి ప్రపంచవ్యాప్తంగా తెలుగు పాటలను తెలుగు భాషను అలరింపజేసిన అజరామర గానగంధర్వుడు స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల నేటి యువ కళాకారులు అందరికీ మార్గదర్శకుడని స్ఫూర్తిదాయకుడని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో గురువారం అభ్యుదయ కళాశాల సమితి ఆధ్వర్యంలో స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల మూడవ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## స్థానిక ఎన్నికలపై పోలీసులు ప్రత్యేక నిఘా



**నేలకొండపల్లి, మహా:** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని గురువారం ఎస్సై పి సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా



**నేలకొండపల్లి, మహా:** నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ని జిల్లాలోనే మోడల్ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత పేర్కొన్నారు. పంచాయతీలో గురువారం ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పంచాయతీ ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి... ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, యం. వెంకన్న, మైశా శంకర్.. కడియాల నరేష్, మద్దినేని మహేష్ పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**పినపాక (కరకగూడెం), మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కరకగూడెం మండలం లోని పలు పంచాయతీ లలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. చోప్పాలా సర్పంచ్ అభ్యర్థి తోల్లెం సావిత్రి, తుమ్మలగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి విజయ కుమారి,అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణకుమారి పద్మాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తోలం రమేష్ ల తో పాటు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.గ్రామాల్లో స్వచ్ఛత, రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలను అత్యంత ప్రాధాన్యతతో తీర్చడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమం, వృద్ధులు రైతులకు ప్రత్యేక పథకాల అమలు,పేదలకు ఇండ్లు, నిత్యావసర సేవలు, గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి పనులు,యువతకు ఉపాధి అవకాశాలు , గ్రామస్థాయిలో పారదర్శక పరిపాలన,ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసే అవకాశం దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎగ్బాల్ హుస్సేన్ , టీ పీ సీ సీ మెంబర్ చందా సంతోష్ ,నాయకులు ఎర్ర సురేష్ , మండల ప్రధాన నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**కారేపల్లి, మహా :** సింగరేణి మండలంలో నామినేషన్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ గురువారం పరిశీలించారు. సింగరేణి మండలంలో మూడోవిడుత ఎన్నికల కు సంబంధించి ఏర్పాట్లపై స్థానిక అధికారులతో సమీక్షించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని ఆమె పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేలా చూడాలని దానికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లె రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో ఘనంగా ఇరుముడి వేడుక

**కారేపల్లి, మహా :** కారేపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్ అయ్యప్ప పీఠం అయ్యప్పమాలధారుల ఇరుముడి కార్యక్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. 35 మంది మాలధారులు ఇరుముడి కట్టుకోని అయ్యప్ప దర్శనానికి బయలుదేరారు. ఈసంధర్భంగా అయ్యప్ప పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పగడాల నాగేశ్వరరావు, తేళ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరపతిరావు, మేదరి వీరప్రతాఫ్‌లు ప్రారంభించారు. మంచి నడవడిక, క్రమశిక్షణకు అయ్యప్పమాలఘుదారణతో అలవర్చుకోవచ్చాని వారు తెలిపారు. ఈసందర్భంగా నిత్య అన్నదానానికి సహకరించిన ఓరుగంటి రంగనాథ్, మేదరి వీరప్రతాప్(టోనీ) లను సన్మానించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, సంగు సాయి, కేతిమళ్ల శ్రీను, పాలిక శ్రీను, కట్ట రమేష్, దంతాల వెంకట్, పాలిక రమేష్, జిట్టబోయిన శ్రీను, ముక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





- ఖమ్మం జీజీహెచ్‌లో 'మెడికల్ మాఫియా' రాజ్యమే!
- డయాగ్నొస్టిక్ హబ్‌లో నివేదికల ఆలస్యం పేషెంట్ల ప్రాణాలకు గగ్గోలు.
- ఆధార్ అటెండెన్స్ ఉల్లంఘనల పర్వం.
- రోగుల వెయిటింగ్ హాల్‌లో ఇన్ఫెక్షన్ల భయం.
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆకస్మిక తనిఖీ లో లోపాలు బహిర్గతం.

# ప్రాణాలపైనా నిర్లక్ష్యం

**ఖమ్మం, మహా:** ప్రజారోగ్యంపై ప్రభుత్వం వెచ్చిస్తున్న లక్షల కోట్ల రూపాయలు కేవలం భవనాలు, యంత్రాలకే పరిమితమై, పేద ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న 'మెడికల్ మాఫియా' ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) లో రాజ్యమేలుతోందనడానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఆకస్మిక తనిఖీ నివేదికే ప్రత్యక్ష సాక్ష్యం. గురువారం ఈ తనిఖీ, కేవలం రికార్డుల పరిశీలన కాదని, "ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రాణాలు తీసేలా" ఉందనే భయంకరమైన సత్యాన్ని బహిర్గతం చేసింది. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన అత్యున్నత కేంద్రం.. నేడు నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, సమన్వయ లోపాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది.

## పాలియేటివ్ కేర్‌లో 'రోగుల ఆక్రందన

దీర్ఘకాలికంగా, నయంకాని వ్యాధులతో బాధపడేవారికి శారీరక ఉపశమనం, మానసిక ధైర్యాన్ని అందించడానికి ఏర్పాటు చేసిన పాలియేటివ్ కేర్ సెంటర్ (ఉపశమన సంరక్షణ కేంద్రం) లోని పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. డీఎంహెచ్‌ఓ స్వయంగా ఇన్-పేషెంట్లతో మాట్లాడినప్పుడు, వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, సిబ్బంది ప్రవర్తన పట్ల సంతృప్తి లేదని వారు దయనీయ స్థితిలో మొరపెట్టుకున్నారు. ఈ కేంద్రాల అవసరాన్ని గురించి డీఎంహెచ్‌ఓ గొప్పగా చెప్పినప్పటికీ, అక్కడి గ్రౌండ్ రియాలిటీ అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ముఖ్యంగా, రోగులకు 'మానసిక ప్రశాంతత' అందించాల్సిన సిబ్బంది విధుల్లో స్పష్టమైన లోపాలు, అలసత్వం ఉన్నట్లు డీఎంహెచ్‌ఓ బృందం గుర్తించింది.

## డయాగ్నొస్టిక్ హబ్‌లో నివేదికల ఆలస్యం పేషెంట్ల ప్రాణాలకు ముప్ప

తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌లో నెలకొన్న పరిస్థితులు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడ రోగులకు సంబంధించిన శాంపిల్ కలెక్షన్, టెస్టింగ్, ల్యాబ్ రిజల్ట్స్ ప్రక్రియలు నియమిత సమయానికి అందకపోవడం దారుణమైన విషయం. అత్యవసరంగా రిపోర్టులు అవసరమైన పేషెంట్లకు ఆలస్యంగా ఫలితాలు అందించడం అంటే, వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడమేనని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు అనూషతో ఓపీ సేవలు, సదుపాయాలపై చర్చించినప్పటికీ, రిపోర్టులు ఆలస్యం కావడానికి గల అసలు కారణాలను మాత్రం అధికారులు దాచిపెట్టే ప్రయత్నం చేశారు. డీఎంహెచ్‌ఓ కేవలం రికార్డ్స్, రిజిస్టర్స్ పరిశీలించి, రిజల్ట్స్ ఆలస్యం కాకుండా సమయానికి అందించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో సరిపెట్టారు. ఈ హబ్‌లో సాంకేతిక లోపాలున్నాయా లేక సిబ్బంది నిర్లక్ష్యమా అనే దానిపై పారదర్శకమైన విచారణ జరగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిలో క్రమశిక్షణ, సమయ పాలన ఎంత నిర్లక్ష్యంగా ఉందో డీఎంహెచ్‌ఓ తనిఖీలో స్పష్టమైంది. సిబ్బంది క్రమశిక్షణతో పాటు సమయపాలన తప్పక పాటించాలని, ఆధార్ బేస్డ్ అటెండెన్స్ అందరూ తప్పక వేయాలని డీఎంహెచ్‌ఓ ఆదేశించాల్సిన పరిస్థితి వచ్చిందంటే, ఇప్పటివరకు ఈ నిబంధనలు ఉల్లంఘించబడుతున్నాయనే విషయం స్పష్టం. సిబ్బంది ఆలస్యంగా విధులకు హాజరవడం, మధ్యలో వెళ్లిపోవడం వంటి చర్యల కారణం గానే రోగులకు సేవలు సక్రమంగా అందడం లేదు. మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్ పక్కనే ఉన్నా, ఈ విధమైన ఆదేశాలు ఇవ్వాల్సి రావడం, ఈ హాస్పిటల్‌లో పర్యవేక్షణ ఎంత బలహీనంగా ఉందో తెలియజేస్తోంది.

## రోగుల వెయిటింగ్ హాల్‌లో ఇన్ఫెక్షన్ల భయం

ప్రతి వైద్యాలయంలో పాటించాల్సిన అత్యంత ప్రాథమిక నియమం .. పరిశుభ్రత. కానీ ఖమ్మం జీజీహెచ్‌లో ఈ నియమానికి తిలోదకాలిచ్చారు. డీఎంహెచ్‌ఓ స్వయంగా పరిసరాలను, పేషంట్ల వెయిటింగ్ హాల్ ను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించడం చూస్తే, ఇప్పటివరకు ఆ ప్రాంతం ఎంత అపరిశుభ్రంగా ఉందో అర్థమవుతుంది. ఒక వైపు వ్యాధుల నుండి ఉపశమనం పొందడానికి హాస్పిటల్‌కు వస్తే, మరోవైపు అపరిశుభ్ర వాతావరణం కారణంగా కొత్త ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్‌ఓ సూచించినప్పటికీ, పరిశుభ్రత, సమయపాలన వంటి కనీస విషయాలలోనే సమన్వయం లోపించడం హాస్పిటల్ నిర్వహణలోని డొల్లతనాన్ని తెలియజేస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు, ప్రజానీకం డిమాండ్ చేస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



**మణుగూరు, మహా:** మణుగూరు మండల పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టి నట్లు ఎంపీడీవో, సహాయ జిల్లా ఎన్నికల అధికారి తేళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలు పార్టీ రహితంగా జరుగునన్న నేపథ్యంలో ప్రచారం, ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం వంటి కార్యక్రమాలు తప్పనిసరిగా ఎన్నికల నియమావళి మేరకు మాత్రమే పోటీలో ఉన్న అభ్యర్థులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలకు తహసీల్దార్ వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరని హెచ్చరించారు. సర్పంచ్ అభ్యర్థులకు మాత్రమే ఒక ప్రామాణిక వాహనం అనుమతించబడుతుందని, వార్డు సభ్య అభ్యర్థులకు ప్రచార వాహనాలపై నిషేధం ఉన్నట్లు తెలిపారు.

# దేవాలయం మాజీ చైర్మన్ నాగేశ్వరరావు కాంగ్రెస్లో చేరిక



**నేలకొండపల్లి, మహా:** స్థానిక శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు, మేజర్ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు కురాకుల నాగేశ్వరరావు గురువారం రాత్రి కాంగ్రెస్ లో చేరారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. నేలకొండపలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గా ఉన్నత విద్యావంతురాలు అభ్యర్థి పుసుపులేటి శ్రీలత ద్వారా మేజర్ పంచాయతీ అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు. గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి" చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, మాజీ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు.పి.శ్రీనివాస్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం మళ్లీ అవకాశమివ్వండి



**మణుగూరు, మహా:** భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం మరల అవకాశం ఇవ్వాలని మాజీ సర్పంచ్, టిడిపి అభ్యర్థి బచ్చల భారతి, టిడిపి నేతలు ఓటర్లను కోరారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల వ్యూహం, స్థానిక రాజకీయ పరిణామాలపై ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు విస్తృత సహకారం అందించిన విషయం అందరికీ తెలిసిందేన్నారు. పినపాక నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు ఇచ్చిన మాట మేరకు సమితి సింగారం సర్పంచ్ పదవిని టిడిపికి కేటాయిస్తారన్న ఒప్పందం ఉన్నప్పటికీ, చివరి నిమిషం వరకూ ఆలస్యం జరుగుతుండటంతో పార్టీ నాయకత్వం వివిధ మార్గాల్లో ప్రయత్నాలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎలమాటి పూర్ణచంద్రరావు, మళ్లీడి లోకేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, దారపనేని చెన్నకేశవులు, దారపనేని హరికృష్ణ, చావా శ్రీదేవి, మద్దెల భద్రయ్య, విజయలక్ష్మి, బోళ్ళ ఆంజనేయులు, యార్లగడ్డ రాజా, ముక్కెర రాజేష్, ముమ్మనేని, బచ్చల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌యస్ సర్పంచ్ అభ్యర్థి విస్తృత ప్రచారం



**చింతకాని:** మండలపరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపియం, బీజెపి బలపర్చిన బి ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము ప్రభ స్థానిక ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా తాను గెలిచిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి,సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బి ఆర్ యస్ నాయకులు మదార్,దమ్మాలపాటి జగన్మోహన్ రావు, పోటు భిక్షం, నాదెండ్ల వెంకటేష్, గుగ్గిళ్ళ వెంకన్న బీజేపీ నాయకులు గోదా మంగయ్య పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాజేశ్వరి నామినేషన్





**సత్తుపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్రంలో మూడు దశలుగా జరుగుతున్న పంచాయితీ ఎన్నికలలో ఈనెల 17న జరగబోయే మూడోదశ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అభిమానుల సమక్షంలో నరుకుళ్ళ రాజేశ్వరి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం రాజేశ్వరి ప్యానెల్ లో 11వ వార్డ్ మెంబర్ గా పాలకుర్తి సునీల్, 12వ వార్డు మెంబర్ గా వాడపల్లి నాగవేణి నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ కిష్టారం గ్రామంలోని సింగరేణి బాంబు బ్లాస్టింగ్ కారణంగా దెబ్బతిన్న ఇండ్లను పునరుద్ధీకరించడానికి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు పలు వినతులు అందజేసి నూతన గృహాల నిర్మాణానికి సహకరించామని, ఎమ్మెల్యే సారధ్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవంతరాలు జరగకుండా ఇల్లు లేని పేదవాడికి అందేలా కృషి చేశామని అన్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది అని, పలు కాలనీలో డ్రైనేజీలు ఉన్నప్పటికీ పూడికలు తీయించే వారు లేక వర్షాకాల సమయంలో మురుగునీరు ఇళ్లల్లో చేరి అస్వస్థతలకు గురవుతున్నారని అన్నారు. ఓటు ద్వారా తమ విజయానికి గ్రామస్తుల సహకరిస్తే గ్రామ ప్రజలు గర్వించే అభివృద్ధి చేస్తానని, తమపై విశ్వాసం ఉంచి తమను తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి



**బూర్గంపహాడ్ మహా:** సారపాక సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ ని గెలిపించాలని భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిమద్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్లుగా గెలువబోతున్నారని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 10 ఏళ్ళు ఇండ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక లోని శ్రీశ్రీశ్రీ ద్వారకా సాయిబాబా వారి మందిరంలో గురువారం దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమంలో నిర్వహించడం జరిగినది. ఉదయం కాకడ హారతి, గణపతి పూజ ,బాబా వారికి దత్తాత్రేయ స్వామి కి పంచామృతాలతో రుద్రాభిషేకము, నూతన వస్త్రాలంకరణ, దత్తాత్రేయ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమంలు, ఉదయం 9 గంటలకు లక్ష్మీ గణపతి, దత్త సాయి, నవగ్రహ ,మృత్యుంజయ హెూమాలు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది.

## సమితి సింగారంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం -



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ 1, 2, 3వ వార్డుల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ భారీ ఉత్సాహంతో ప్రచారం నిర్వహించింది. సర్పంచ్ అభ్యర్థి కలబోయిన మాధవరావు ముందుండి ఇంటింటికీ ప్రచారంలో పాల్గొంటూ ప్రజల్లో తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని వివరించారు. ప్రచార కార్యక్రమాలలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో వేగం పెరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి తప్పక గెలవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



**పినపాక,మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను 23 గ్రామపంచాయతీలలో గెలిపించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండల ప్రజలను కోరారు. గురువారం ఆయన పినపాక మండలంలో పినపాక, భూపాలపట్నం గ్రామాల వద్ద గ్రామస్తులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లులు అందుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. 23 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులను గెలిపించాలన్నారు. అభివృద్ధి సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మహిళలకు, బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు

## జగ్గారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఏకగ్రీవం



**పినపాక,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జగ్గారం గ్రామపంచాయతీ సర్పంచ్ గొగ్గల సుహాసిని ఏకగ్రీవం కాగా గురువారం ఉప సర్పంచ్ గా గుమ్మడి అశోక్ నియామకం ఏకగ్రీవం అయింది . జగ్గారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా గెలుపొందిన పత్రాన్ని ఎన్నికల అధికారులు ఉప సర్పంచ్ అశోక్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఏకగ్రీవానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేక అధికారి సంకీర్త్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సక్రు, లక్ష్మణరావు, సెక్రటరీ నాగిని, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు పాటించండి



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం లో, ఈనెల 11న జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, ఓటర్లు, ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను, పాటించాల్సిందేనని ,డిఎస్పి సతీష్ కోరారు. గురువారం సాయంత్రం సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్లను మరియు పోటీ చేసే అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ప్రచార విషయంలో వివిధ రాజకీయ పార్టీలు శాంతియుతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. అంతేగాక ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ,గొడవలు, జరగకుండా శాంతియుతంగా , ప్రచారం నిర్వహించి కోవాలని తెలిపారు.

## నామినేషన్‌కు తరలిన శ్రేణులు



**తల్లాడ, మహా:** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా కోడూరు ఉమాదేవి నామినేషన్ కార్యక్రమానికి సిద్ధమయ్యారు ముందుగా గ్రామంలోనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీతో గ్రామంలోని శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కోడూరు ఉమాదేవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన తో, గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో గెలిపిస్తే పంచాయతీ అభివృద్ధికి చేయూతను అందించే విధంగా పరిపాలన అందిస్తానని, గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని తెలియజేశారు,నన్ను ఆదరించి 17వ తారీఖున జరగబోయే ఎన్నికలలో అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, తల్లాడ మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, కోడూరి నాగన్న, ఐఏఎస్ అకాడమీ అధినేత ఇలా సాగరపు అభిరామ్, ఇసునేపల్లి లక్ష్మణ్, తోటపల్లి కృష్ణ,దేవదానం, గొల్లమందల అంజి, గొల్లమందల నాగయ్య, తిరుపతిరావు, వంశీ, ఇంద్ర, బొగ్గుల కృష్ణవేణి, ఇమ్మడి మనిషా, ఇలా సాగరపు మణెమ్మ, కోడూరు లలిత, తోటపల్లి నాగలక్ష్మి, గొల్లమందల మౌనిక, తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పెరిక నాగేశ్వరరావు



**తల్లాడ, నవంబర్ 4, ( మహా):** తల్లాడ పట్టణానికి చెందిన పెరిక. నాగేశ్వరావు ( చిన్నబ్బాయి)తల్లాడ సర్పంచ్ గా బి ఆర్ యస్ పార్టీ తరుపున గురువారం నామినేషన్ వేశారు.నామినేషన్ పత్రాల ను ఎన్నికల అధికారికి అందించడం జరిగింది.బి ఆర్ యస్ పార్టీ కి మద్దతు తెలిపిన టీడీపీ, సిపిఎం పార్టీ లు, మిత్రపక్షలతో కలిసి ర్యాలీగా నడుచుకుంటూ వచ్చి నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ. శ్రీనివాసరాజు,సిపిఎం పార్టీ నాయకులు గుంటుపల్లి. వెంకటయ్య,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మొక్క. క్రిష్ణర్జున్, బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,నాయకులు దగ్గుల. శ్రీనివాస రెడ్డి, గుండ్ల. నాగయ్య,గుండ్ల.వెంకటి, దగ్గుల. రాజశేఖర్ రెడ్డి,కొమ్మినేని. సత్యనారాయణ, బొడ్డు. మల్లయ్య,అనుమోలు. క్రిష్ణ,మొక్క. సత్యనారాయణ, వేమిరెడ్డి. నాగిరెడ్డి,కర్నాటి. లక్ష్మరెడ్డి,కిషోర్ రెడ్డి, ముకర. దొనేష్, సరికొండ. కస్తూరి రాజు,సంఘసాని. శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

---

# కటికి కిరణ్ నామినేషన్ దాఖలు..



**తల్లాడ, ( మహా):** మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కటికి కిరణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. ప్రజలు భారీగా హాజరు కావడంతోపాటు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంత భారీ ర్యాలీ అనంతరం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు,వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ.రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకూలు సర్వేశ్వర్ రెడ్డి, వెయ పరిశీలకులు లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జడ్ పి సిఈ ఓ నాగలక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.

---

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**తల్లాడ మహా:** వైరా వ్యవసాయ,మార్కెట్ మాజీ చైర్మన్ దుండేటి వీరరెడ్డి, సతీమణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా నామినేషన్ వేసిన దుండేటి శాంత కుమారి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన టీడీపీ పార్టీ మరియు నాయకులు గొల్లగూడెం గ్రామానికి చెందిన దుండేటి శాంతకుమారి, గొల్లగూడెం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున గురువారం నామినేషన్ వేశారు.తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, గొల్లగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిరెడ్డి ముత్తారెడ్డి, దుండేటి వెంకట కృష్ణారెడ్డి, నాయకులు మరియు యూత్ ప్రజలు పాల్గొన్నారు.

---

# వేటగాళ్లకు నో ఛాన్స్

- తుపాకీ కేసులో ఇద్దరు రిమాండ్... వన్యప్రాణి భద్రతే ముఖ్యం
- ముస్లిం గ్రేవ్ యార్డ్ ఎదురు గేటు మూసివేత... సింగరేణి బ్లాస్టింగ్‌ల దెబ్బ
- కూలిపోయే ప్రమాదంలో పార్క్ గోడ
- యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశం





**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి డివిజన్ పరిధిలోని నీలాద్రి అర్బన్ పార్క్ ప్రస్తుతం భద్రతా పరమైన సవాళ్లతో వార్తల్లో నిలిచింది. ఇటీవల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాలను పరిగణనలోకి తీసుకుని, ఫారెస్ట్ డివిజనల్ అధికారి విడుదల చేసిన పత్రికా ప్రకటన అనేక ఉత్కంఠభరితమైన వివరాలను వెల్లడించింది. తుపాకీతో వన్యప్రాణి వేటకు ప్రయత్నించడం, సింగరేణి బ్లాస్టింగ్‌ల వల్ల గోడకు ఏర్పడిన నష్టం, మరియు ఒక సున్నితమైన ప్రవేశ ద్వారం మూసివేత వంటి అంశాలు అటవీ శాఖ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలను స్పష్టం చేస్తున్నాయి. నీలాద్రి అర్బన్ పార్కులో ఇటీవల జరిగిన తుపాకీతో వన్యప్రాణి వేటకు ప్రయత్నం చేసిన ఘటనపై అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా గుర్తించిన పంతంగి గోపి కృష్ణ మరియు శౌంఠి శ్రీ రాంప్రసాద్‌లను వెంటనే అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఇది అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై ఎలాంటి దయాదాక్షిణ్యం ఉండబోదని నిరూపించింది. అయితే, ఈ వేట ప్రయత్నంలో పాలుపంచుకున్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు అటవీ శాఖ సిబ్బంది మరియు పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. అర్బన్ పార్కు భద్రతను ఉల్లంఘించే ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ఈ ఉమ్మడి ఆపరేషన్ స్పష్టం చేస్తోంది. వేట ప్రయత్నాల నేపథ్యంలో, పార్క్ పర్యవేక్షణ వ్యవస్థలో ఉన్న లోపాలను అటవీ శాఖ తీవ్రంగా పరిగణించింది. తక్షణమే నీలాద్రి అర్బన్ పార్క్ యొక్క భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని నిర్ణయించారు. ఈ చర్యల్లో భాగంగా, పార్క్ యొక్క సంపూర్ణ పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాల సంఖ్యను గణనీయంగా పెంచనున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రతి మూలనూ నిశితంగా పరిశీలించడం ద్వారా చొరబాట్లను సమర్థవంతంగా నివారించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతేకాకుండా, పార్క్ ఆవరణలోని దుప్పులు వంటి వన్యప్రాణులకు సరిపడా ఆహారాన్ని అందించేందుకు వీలుగా గడ్డి మైదానాలను పెంచే చర్యలు చేపట్టడం, పర్యావరణ సమతుల్యతపై అటవీ శాఖ చూపుతున్న దృష్టిని తెలియజేస్తుంది.

### ముస్లిం గ్రేవ్ యార్డ్ ఎదురు గేటు శాశ్వత మూసివేత

వన్యప్రాణి సంరక్షణకు పూర్తి ప్రాధాన్యతనిస్తూ అటవీ శాఖ ఒక కీలకమైన, కానీ కఠినమైన నిర్ణయం తీసుకుంది. నీలాద్రి అర్బన్ పార్క్‌లోని ముస్లిం గ్రేవ్ యార్డ్ ఎదురుగా ఉన్న గేటును ముస్లింల ప్రార్థనల కొరకు తెరవడం వలన వన్యప్రాణి సంరక్షణకు విఘాతం కలుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణం చేత, ఆ గేట్‌ను శాశ్వతంగా మూసివేసి వన్యప్రాణులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని నిర్ణయించారు. అయితే, మతపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రార్థనలు చేయు సభ్యులను ముస్లిం మత పెద్దలతో మాట్లాడి గుర్తించి, వారికి పార్క్ మెయిన్ గేట్ నుండి తగు అనుమతితో ప్రవేశం కల్పించడం ద్వారా సమస్యకు సమన్వయపూర్వక పరిష్కారం చూపాలని నిర్ణయించారు.

### సింగరేణి బ్లాస్టింగ్ పగుళ్లు..కూలిపోయే ప్రమాదంలో రక్షణ గోడ

**నీలాద్రి అర్బన్ పార్కుకు ఉత్తరాన ఉన్న రక్షణ గోడ పటిష్టతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గత పది సంవత్సరాల కాలంలో సింగరేణి సంస్థ చేపట్టిన బ్లాస్టింగ్ కార్యకలాపాల కారణంగా గోడ చాలా చోట్ల పగుళ్లు వచ్చి, కూలిపోయే ప్రమాదంలో ఉందని అటవీ శాఖ గుర్తించింది. ఈ పగుళ్లు పార్కు భద్రతకు, వన్యప్రాణి సంరక్షణకు పెను ముప్పుగా పరిణమించాయి. ఈ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, గౌరవ కలెక్టర్, ఖమ్మం వారు డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ మీటింగ్ నందు సింగరేణి యాజమాన్యానికి కఠిన ఆదేశాలు జారీ చేశారు. గోడ నిర్మాణం యుద్ధప్రాతిపదికన త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ నిర్మాణం పూర్తయ్యే వరకు, భద్రత కోసం తాత్కాలికంగా గ్రీన్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు ప్రకటించారు.**

---

# పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాయం అఖిల విస్తృత ప్రచారం





**మహా,పినపాక:** సిపిఎం పార్టీ బలపరిచిన పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాయం అఖిల గురువారం పినపాక లో విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత ఆమె పినపాక బొడ్రాయి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల సంఘం తన కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. తనను సర్పంచిగా గెలిపిస్తే పినపాక గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ ఇచ్చి బరిలోకి దిగిన పలువురు వార్డు మెంబర్లు సైతం తమ ప్రచారాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్ , మాజీ ఎంపీటీసీ చింతపంటి సత్యం,దొడ్డ వెంకటేశ్వర్లు,చిర్రా రాములు, నాయకులు బుర్రా సురేష్, గుణగంటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు


# ఢిల్లీ వేదికగా తెలంగాణ రహదారుల ప్రస్తావన

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా గురువారం ఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టుల అంశం పార్లమెంట్ ప్రాంగణంలో చర్చకు వచ్చింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్‌లోని కేంద్ర మంత్రి ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన రోడ్డు రవాణా అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర కేంద్ర మంత్రికి ప్రత్యేక విజ్ఞాపన పత్రాలను అందజేశారు. తెలంగాణ వ్యాప్తంగా మంజూరై, వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల పనులకు తక్షణమే నిధులు కేటాయించాలని ఆయన కోరారు. నిధుల కొరత వల్ల పలుచోట్ల పనులు మందకొడిగా సాగుతున్నాయని, దీనివల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేవలం ప్రతిపాదనలకే పరిమితం కాకుండా, నిధుల విడుదలలో వేగం పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రహదారుల పనులను కూడా వేగవంతం చేసి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వద్దిరాజు రవిచంద్ర కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని ఆయన నొక్కిచెప్పారు. తెలంగాణలో రహదారుల ఆవశ్యకతను, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కల్పించాలని ఆయన చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రగతికి జీవనాడిగా నిలిచే జాతీయ రహదారుల విషయంలో బీఆర్ఎస్ ఎంపీ చేసిన ఈ విజ్ఞప్తి ప్రాధాన్యత సంతరించుకుంది.



## సూపర్ మూన్

**పినపాక, మహా:** ఈ ఏడాది ఆఖరి సూపర్ మూన్ ప్రపంచవ్యాప్తంగా కనువిందు చేసింది. భూమికి దగ్గరగా, మరింత పెద్దగా, కాంతిమంతంగా చందమామ కనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నాసా సోషల్ మీడియాలో షేర్ చేసింది. అలాగే ఇండియా సహా పలు దేశాల ప్రజలు సూపర్ మూన్ను తమ కెమెరాలలో బంధించి పోస్టులు చేస్తున్నారు. కాగా 2042 వరకు చంద్రుడు ఇంత దగ్గరగా కనిపించదని నిపుణులు చెబుతున్నారు.



## కలెక్టరేట్ లో ప్రతిష్ఠాపనకు సిద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహం

**ఖమ్మం,మహా:** కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యిందని, విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తూ చివరి దశకు చేరాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ ఆవరణ నందు ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. కలెక్టరేట్ కు మరింత ఆకర్షణ వచ్చే విధంగా విగ్రహ ఏర్పాటు ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక చిహ్నమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కలెక్టరేట్ నందు ప్రారంబోత్సవానికి సిద్ధం చేస్తున్నామని అన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తుండగా చివరి దశకు చేరాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం 33 జిల్లాల్లోని కలెక్టరేట్ల ఆవరణలోనూ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని, రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉండే తెలంగాణ తల్లి తరహాలో విగ్రహం 12 అడుగులు, పీఠం 2 అడుగులు, దిమ్మె 4 అడుగులతో కలిపి మొత్తంగా 20 అడుగుల ఎత్తు కలెక్టరేట్ విగ్రహం ఉండనుందని అన్నారు. సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతుగా, స్త్రీ మూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని వివరించారు. ఖమ్మం కలెక్టరేట్ లో ప్రతిష్టించబోయే తెలంగాణ తల్లి విగ్రహం వివిధ పనులపై వచ్చే ప్రజలను మరింతగా ఆకట్టుకుంటుందని, పనుల నాణ్యతలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.